रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. २०-००
Price Rs.20-00
మూల్యము : రూ. 20-00

# भारत का राजपत्र
# The Gazette of India

భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ
भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | गुरुवार | १५ एप्रिल, २०२१ | फाल्गुण | खंण्ड २९ |
| No.1 | New Delhi | Thursday | 15 April, 2021 | Phalguna | Vol. 29 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 15 ఏప్రిల్, 2021 | ఫాల్గుణ | సంపుటము 29 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 13th March, 2021

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Petroleum and Natural Gas Regulatory Board Act, 2006 [Act No.19 of 2006], (2) The Integrated Goods and Services Tax Act, 2017 [Act No.13 of 2017], (3) The Goods and Services Tax (Compensation to States) Act, 2017 [Act No.15 of 2017] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) పెట్రోలియం మరియు సహజవాయువును క్రమబద్ధముచేయు బోర్డు చట్టము, 2006 (2006లోని 19వ చట్టము), (2) ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 13వ చట్టము), (3) వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహారము) చట్టము, 2017 (2017లోని 15వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహారము) చట్టము, 2017
## (2017లో 15వది)

[12 ఏప్రిల్, 2017]

**సంవిధాన (నూట ఒకటవ సవరణ) చట్టము, 2016లోని నిబంధనలను పురస్కరించుకొని వస్తువులు మరియు సేవల పన్ను అమలు వల్ల ఉత్పన్నమయ్యే రెవెన్యూ లోటుకుగాను రాజ్యములకు నష్టపరిహారము కొరకు నిబంధించుటకైన చట్టము.**

భారత గణరాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

1. (1) ఈ చట్టమును వస్తువులు మరియు సేవల పన్ను (రాజ్యములకు నష్టపరిహారము) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది భారతదేశము అంతటికి విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికార రాజపత్రములో నియతముచేయునట్టి తేదీన[1] అమలులోనికి రావలెను.

2. (1) ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "కేంద్ర పన్ను" అనగా కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద విధించబడు మరియు వసూలు చేయబడు కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను అని అర్థము;

(బి) "కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము" అనగా కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 12వది) అని అర్థము;

(సి) "సెస్సు" అనగా 8వ పరిచ్ఛేదము క్రింద విధించబడిన వస్తువులు మరియు సేవల పన్ను నష్టపరిహార సెస్సు అని అర్థము;

(డి) "నష్టపరిహారము" అనగా 7వ పరిచ్ఛేదము క్రింద నిర్ధారించబడినట్లుగా వస్తువులు మరియు సేవల పన్ను నష్టపరిహార రూపంలోని మొత్తము అని అర్థము;

(ఇ) "కౌన్సిలు" అనగా సంవిధానములోని 279ఏ అనుచ్ఛేదములోని నిబంధనల క్రింద ఏర్పాటు చేయబడిన వస్తువులు మరియు సేవల పన్ను కౌన్సిలు అని అర్థము;

(ఎఫ్) "నిధి" అనగా 10వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన వస్తువులు మరియు సేవల పన్ను నష్టపరిహార నిధి అని అర్థము;

(జి) పన్ను విధించదగిన ఒక వ్యక్తికి సంబంధించి "ఉత్పాదక పన్ను" అనగా,-

(i) అతనికి చేసిన వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి చెందిన ఏదేని సరఫరాపై విధించిన సెస్సు;

---

1. జులై 1, 2017 అధిసూచన నెం. జీ.ఎస్.ఆర్.700 (ఈ), తేదీ 28 జూన్, 2017 ద్వారా, భారత అధికారిక రాజపత్రము, అసాధారణ, భాగము-II పరిచ్ఛేదము 3(i) చూడుము.

(ii) వస్తువుల దిగుమతిపై విధించిన సెస్సు మరియు ఇందులో విపర్యయ ప్రభారము ప్రాతిపదికపై చెల్లించదగు సెస్సు చేరివుండును;

(హెచ్) "ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము" అనగా ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017 లోని 13వది) అని అర్థము;

(ఐ) "ఏకీకృత పన్ను" అనగా ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద విధించబడి మరియు వసూలు చేయబడిన ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను అని అర్థము;

(జె) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద కౌన్సిలు యొక్క సిఫారసులపై చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(కె) "యోచించిన వృద్ధి రేటు" అనగా 3వ పరిచ్ఛేదము ప్రకారం పరివర్తన కాలావధికి యోచించిన వృద్ధిరేటు అని అర్థము;

(ఎల్) "అనుసూచి" అనగా ఈ చట్టమునకు అనుబంధించిన అనుసూచి అని అర్థము;

(ఎమ్) "రాజ్యము" అనగా,-

(i) 3, 4, 5, 6 మరియు 7వ పరిచ్ఛేదముల నిమిత్తము కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద నిర్వచించబడిన రాజ్యములు అని అర్థము; మరియు

(ii) 8, 9, 10, 11, 12, 13 మరియు 14వ పరిచ్ఛేదముల నిమిత్తము కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద నిర్వచించబడిన రాజ్యములు మరియు సంఘ రాజ్యక్షేత్రముల వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద నిర్వచించబడిన సంఘ రాజ్యక్షేత్రములు అని అర్థము;

(ఎన్) "రాజ్య పన్ను" అనగా సంబంధిత రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద విధించబడిన మరియు వసూలు చేయబడిన రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను అని అర్థము;

(ఓ) "రాజ్య వస్తువుల మరియు సేవల పన్ను చట్టము" అనగా వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాపై సంబంధిత రాజ్యముచే విధించబడి మరియు వసూలుచేయుట కొరకు రాజ్య శాసనమండలిచే చేయబడిన చట్టము అని అర్థము;

(పి) "పన్ను విధించదగిన సరఫరా" అనగా ఈ చట్టము క్రింద సెస్సుకు విధించదగు వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి చెందిన సరఫరా అని అర్థము;

(క్యు) "పరివర్తన తేదీ" అనగా ఏదేని రాజ్యమునకు సంబంధించి, సంబంధిత రాజ్యమునకు చెందిన రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను చట్టము అమలులోనికి వచ్చు తేదీ అని అర్థము;

(ఆర్) "పరివర్తన కాలావధి" అనగా పరివర్తన తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధి అని అర్థము; మరియు

(ఎస్) "సంఘ రాజ్యక్షేత్రముల వస్తువులు మరియు సేవల పన్ను చట్టము" అనగా సంఘ రాజ్యక్షేత్రముల వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 14వది) అని అర్థము.

(2) ఈ చట్టములో ఉపయోగించబడి మరియు నిర్వచించబడనట్టి, అయితే కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము మరియు ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టములో నిర్వచించబడినట్టి పదములు మరియు పదబంధములు అట్టి చట్టములలో వాటికి వరుసగా ఒసగబడినట్టి అర్థములనే కలిగి ఉండవలెను.

యోచించిన వృద్ధి రేటు.

3. పరివర్తన కాలావధి సమయంలో రాజ్యమునకు చేర్చబడిన యోచించిన నామమాత్రపు రెవిన్యూ వృద్ధిరేటు సంవత్సరమునకు పదునాలుగు శాతము ఉండవలెను.

ప్రాతిపదిక సంవత్సరము.

4. పరివర్తన కాలావధి సమయంలో ఏదేని విత్తీయ సంవత్సరములో చెల్లించదగు నష్టపరిహార మొత్తమును గణనచేసే నిమిత్తం 2016, మార్చి 31వ తేదీతో సమాప్తమయ్యే విత్తీయ సంవత్సరమును ప్రాతిపదిక సంవత్సరముగా తీసుకొనవలెను.

ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూ.

5. (1) ఉప-పరిచ్ఛేదములు (2), (3), (4), (5) మరియు (6)లకు అధ్యధీనమై ప్రాతిపదిక సంవత్సరపు కాలావధిలో రాజ్యము మరియు స్థానిక నికాయములచే వసూలు చేయబడిన రెవెన్యూ మొత్తము రాజ్యము కొరకు ఆ ప్రాతిపదిక సంవత్సరపు రెవెన్యూ మొత్తము అగును మరియు సంబంధిత రాజ్యము మరియు సంఘము (కేంద్రము)చే విధించబడిన పన్నులు మరియు నికర వాపసుల కారణముగా ప్రాతిపదిక సంవత్సరములో ఈ క్రింది పన్నులకు సంబంధించి సంబంధిత రాజ్యము లేదా సంఘము (కేంద్రము)చే విధించబడిన వస్తువులు మరియు సేవల పన్నులో చేర్చబడినవి, అవేవనగా-

(ఎ) విలువ ఆధారిత పన్ను, అమ్మకపు పన్ను, కొనుగోలు పన్ను, పనుల కాంట్రాక్టుపై వసూలు చేయబడిన పన్ను లేదా సంవిధానపు ఏడవ అనుసూచిలో జాబితా-IIలోని పూర్వపు నమోదు 54 క్రింద సంబంధిత రాజ్యముచే విధించబడిన ఏదేని ఇతర పన్ను;

(బి) కేంద్ర అమ్మకపు పన్ను చట్టము, 1956 (1956లో 74వది) క్రింద విధించిన కేంద్ర అమ్మకపు పన్ను;

(సి) ప్రవేశ పన్ను, సరకు రవాణా సుంకము, స్థానిక నికాయపు పన్ను లేదా సంవిధానపు ఏడవ అనుసూచిలోని జాబితా-II (రాజ్య జాబితా)లో పూర్వపు నమోదు 52 క్రింద సంబంధిత రాజ్యముచే విధించబడిన ఏదేని ఇతర పన్ను;

(డి) వినోదములు, మనోరంజకములు, పందెములాడుట మరియు జూదముపై పన్నులతో సహా విలాస వస్తువులపై పన్నులు లేదా సంవిధానపు ఏడవ అనుసూచిలో జాబితా-II (రాజ్య జాబితా)లోని పూర్వపు నమోదు 62 క్రింద సంబంధిత రాజ్యముచే విధించబడు ఏదేని ఇతర పన్ను;

(ఇ) ప్రకటనపై పన్నులు లేదా సంవిధానపు ఏడవ అనుసూచిలో జాబితా-II (రాజ్య జాబితా)లోని పూర్వపు నమోదు 55 క్రింద సంబంధిత రాజ్యముచే విధించబడు ఏదేని ఇతర పన్ను;

(ఎఫ్) ఔషధీయ మరియు ప్రసాధన వస్తువుల తయారీలపై సంఘము (కేంద్రం) విధించునట్టి, అయితే సంవిధానపు పూర్వపు అనుచ్ఛేదము 268 క్రింద సంబంధిత రాజ్య ప్రభుత్వముచే వసూలు చేయబడి, నిలిపి ఉంచుకొనునట్టి ఎక్సైజు సుంకములు;

(జి) సంవిధానపు 7వ అనుసూచిలోని జాబితా-IIలో 52,54,55 మరియు 62ల నమోదులతోపాటు 66వ నమోదు క్రింద రాజ్య ప్రభుత్వముచే ఉప-పరిచ్ఛేదము (4) క్రింద అధిసూచించబడినట్టి ఏదేని చట్టము క్రింద విధించదగు ఏదేని సెస్సు లేదా సర్‌చార్జీ లేదా రుసుము,

సంవిధాన (నూట ఒకటవ సవరణ) చట్టము, 2016 లోని నిబంధనల ప్రారంభమునకు ముందు;

అయితే, ఈ క్రింది పన్నుల క్రింద రాజ్యములో ప్రాతిపదిక సంవత్సర సమయంలో వసూలు చేయబడిన రెవెన్యూ, నికర వాపసులు ఆ రాజ్యపు ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూ లెక్కింపులో చేర్చబడకూడదు; అవేవనగా:-

(ఎ) ముడి పెట్రోలియం, హైస్పీడ్ డీజిల్, మోటార్ స్పిరిట్ (సాధారణంగా పెట్రోలు అనబడు), సహజ వాయువు, విమానయాన పరివర్తక ఇంధనం మరియు మానవ వినియోగ మద్యపానీయముల అమ్మకము లేదా కొనుగోలుపై సంవిధాన (నూట ఒకటవ సవరణ) చట్టము, 2016లోని నిబంధనలు అమలులోనికి వచ్చుటకు ముందు సంవిధానపు ఏడవ అనుసూచి జాబితా-II (రాజ్య జాబితా)లోని పూర్వపు నమోదు 54 క్రింద చేయబడిన ఏదేని చట్టము క్రింద విధించబడిన ఏవేని పన్నులు;

(బి) ముడి పెట్రోలియం, హైస్పీడ్ డీజిల్, మోటార్ స్పిరిట్ (సాధారణంగా పెట్రోలు అనబడు), సహజ వాయువు, విమానయాన పరివర్తక ఇంధనం మరియు మానవ వినియోగ మద్యపానీయాల అమ్మకము లేదా కొనుగోలుపై కేంద్ర అమ్మకపు పన్ను చట్టము, 1956 (1956లోని 74వది) క్రింద విధించబడిన పన్ను;

(సి) ముడి పెట్రోలియం, హైస్పీడ్ డీజిల్, మోటార్ స్పిరిట్ (సాధారణంగా పెట్రోలు అనబడు), సహజ వాయువు, విమానయాన పరివర్తక ఇంధనం మరియు మత్తు కలిగించే మానవ వినియోగ మద్యపానీయాల అమ్మకము లేదా కొనుగోలుపై రాజ్య ప్రభుత్వము విధించిన ఏదేని సెస్సు; మరియు

(డి) అయితే, రాజ్యముచే విధించబడిన అయితే, సంవిధాన (నూట ఒకటవ సవరణ) చట్టము, 2016లోని నిబంధనలు అమలులోనికి వచ్చుటకు ముందు సంవిధానపు ఏడవ అనుసూచి జాబితా-II (రాష్ట్ర జాబితా)లోని పూర్వపు నమోదు 62 క్రింద చేయబడిన ఏదేని చట్టము క్రింద స్థానిక నికాయములచే వసూలు చేయబడిన వినోదపు పన్ను.

(2) జమ్మూ మరియు కాశ్మీరు రాజ్యము* విషయంలో ప్రాతిపదిక సంవత్సర సమయంలో సదరు రాజ్య ప్రభుత్వముచే సేవల అమ్మకముపై వసూలు చేయబడిన పన్ను మొత్తము సదరు ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూలో చేరివుండవలెను.

(3) సంవిధానపు 279ఏ అనుచ్ఛేదపు ఖండము (4)లోని ఉప-ఖండము (జి)లో పేర్కొనినట్టి రాజ్యముల విషయంలో ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించినట్టి నిర్దిష్ట పన్నులకు సంబంధించి, రాజ్యములో పారిశ్రామిక పెట్టుబడిని ప్రోత్సహించడానికై రాజ్య ప్రభుత్వములచే ఈయబడిన మినహాయింపులు లేదా తగ్గింపుల కారణంగా కోల్పోయిన రెవెన్యూ మొత్తమును విహితపరచబడునట్టి షరతులకు అధ్యధీనమై రాజ్యము యొక్క మొత్తం ప్రాతిపదిక సంవత్సరపు రెవెన్యూలో చేర్చవలెను.

(4) వస్తువులు మరియు సేవల పన్నులోనికి నిర్దిష్ట పన్నులను చేర్చబడుతున్నట్టి కేంద్ర ప్రభుత్వము మరియు రాజ్య ప్రభుత్వములకు చెందిన చట్టములు అధిసూచించబడునట్టి విధముగా ఉండవలెను.

(5) భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌చే ఆడిటు చేయబడినట్లుగా, సదరు సంవత్సరములో వసూలు చేసిన రెవెన్యూ లెక్కలు మరియు ఇచ్చివేసిన నికర వాపసుల ఆధారముగా ఉప-పరిచ్ఛేదములు (1), (2), (3) మరియు (4) ప్రకారం ప్రాతిపదిక సంవత్సరపు రెవెన్యూను లెక్కించవలెను.

(6) ఏదేని రాజ్యము విషయంలో, సంబంధిత రాజ్య సంచిత నిధిలో ఉప-పరిచ్ఛేదములు (1), (2), (3) మరియు (4)లో పేర్కొనినట్టి రెవెన్యూలలో ఏదేని భాగము జమచేయబడనట్లైతే, విహితపరచబడునట్టి షరతులకు అధ్యధీనమై రాజ్యము యొక్క మొత్తం ప్రాతిపదిక సంవత్సరపు రెవెన్యూలో దానిని చేర్చవలెను.

6. రాజ్యములో ఏదేని సంవత్సరమునకు యోచించిన రెవెన్యూను, రాజ్యపు ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూపై యోచించిన వృద్ధి రేటును అనువర్తించుట ద్వారా లెక్కించవలెను. ఏదేని సంవత్సరమునకు యోచించిన రెవెన్యూ.

**ఉదాహరణ :** ఒక సంబంధిత రాజ్యమునకు గానూ 2015-16నకు ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూను 5వ పరిచ్ఛేదము ప్రకారం ఒక వంద రూపాయలుగా లెక్కించినట్లైతే, అప్పుడు 2018-19 విత్తీయ సంవత్సరమునకు యోచించిన రెవెన్యూ ఈ క్రింది విధంగా ఉండవలెను.-

2018-19నకు యోచించిన రెవెన్యూ = $100 (1+14/100)^3$

---

* అధిసూచన నెం.ఎస్.ఓ.3912(ఈ), తేదీ అక్టోబరు 30, 2019 ద్వారా, ఈ చట్టము జమ్మూ మరియు కాశ్మీరు సంఘరాజ్య క్షేత్రమునకు మరియు లద్దాఖ్ సంఘరాజ్య క్షేత్రమునకు వర్తించును.

నష్టపరిహార లెక్కింపు మరియు విడుదల.

7. (1) పరివర్తన కాలావధిలో ఏదేని రాజ్యమునకు ఈ చట్టము క్రింద నష్టపరిహారమును చెల్లించబడదగినదవుతుంది.

(2) రాజ్యమునకు చెల్లించదగు నష్టపరిహారమును ప్రాథమికంగా లెక్కించి మరియు ప్రతి రెండు మాసముల కాలావధి చివరిలో విడుదల చేయవలెను మరియు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆడిటు చేసినట్లుగా తుది రెవెన్యూ లెక్కలు అందిన తరువాత ప్రతి విత్తీయ సంవత్సరమునకు అంతిమంగా లెక్కించవలెను:

అయితే, వసూలు చేసిన రెవెన్యూ యొక్క ఆడిటు చేయబడిన లెక్కల ప్రకారం పరివర్తన కాలావధిలో ఏదేని విత్తీయ సంవత్సరములో రాజ్యమునకు నష్టపరిహారముగా ఏదేని అధిక మొత్తాన్ని విడుదలచేసిన సందర్భంలో అట్లు విడుదల చేయబడిన సదరు అధిక మొత్తాన్ని తరువాతి విత్తీయ సంవత్సరంలో అట్టి రాజ్యమునకు చెల్లించదగు నష్టపరిహార మొత్తమునకు సర్దుబాటు చేయవలెను.

(3) ఏదేని రాజ్యమునకు పరివర్తన కాలావధిలో ఏదేని విత్తీయ సంవత్సరమునకు చెల్లించదగు మొత్తం నష్టపరిహారమును ఈ క్రింది రీతిలో లెక్కించవలెను, అవేవనగా:-

(ఎ) వస్తువులు మరియు సేవల పన్నులేని రాజ్యమునకు పరివర్తన కాలావధిలో ఏదేని విత్తీయ సంవత్సరమునకు జమ అయివుండినట్టి యోచించిన రెవెన్యూను 6వ పరిచ్ఛేదము ప్రకారం లెక్కించవలెను.

(బి) పరివర్తన కాలావధిలో ఏదేని విత్తీయ సంవత్సరంలో రాజ్యముచే వసూలు చేయబడిన వాస్తవిక రెవెన్యూ-

(i) రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని 11వ మరియు 20వ అధ్యాయముల క్రింద రాజ్యముచే వసూలు చేయబడిన రాజ్య పన్ను నుండి వాస్తవిక రెవెన్యూ, సదరు రాజ్యముచే ఈయబడిన నికర వాపసులు;

(ii) సదరు రాజ్యమునకు పంపకము చేయబడిన ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను; మరియు

(iii) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)లో నిర్దిష్టపరచబడిన చట్టముల క్రింద సంబంధిత రాజ్యముచే విధించబడిన పన్నుల ద్వారా వసూలు చేయబడిన ఏవేని పన్నులు, అట్టి పన్నుల నికర వాపసు,

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌చే ధృవీకరించబడినట్లుగా ఉండవలెను.

(సి) ఏదేని విత్తీయ సంవత్సరములో చెల్లించదగు మొత్తము నష్టపరిహారము, ఏదేని విత్తీయ సంవత్సరమునకు యోచించిన రెవెన్యూ మరియు ఖండము (బి)లో నిర్దేశించిన రాజ్యముచే వసూలు చేయబడిన వాస్తవిక రెవెన్యూ మధ్య వ్యత్యాసముగా ఉండవలెను.

(4) పరివర్తన కాలావధిలో రాజ్యమునకు ఏదేని సంవత్సరములో ప్రతి రెండు మాసముల కాలావధి ముగింపు నాటికి రెవెన్యూ లోటును సదరు కాలావధి ముగింపు నాటికి ఈ క్రింది రీతిలో లెక్కించవలెను, అవేవనగా:-

(ఎ) సంబంధిత విత్తీయ సంవత్సరపు తత్సంబంధ రెండు మాసముల కాలావధి ముగింపు వరకు వస్తువులు మరియు సేవల పన్నులేని రాజ్యముచే ఆర్జించగలిగి ఉండినట్టి యోచించిన రెవెన్యూను పరివర్తన కాలావధిలో ఏదేని విత్తీయ సంవత్సరమునకు 6వ పరిచ్ఛేదము ననుసరించి లెక్కించిన మొత్తం యోచించిన రెవెన్యూ శాతముగా దామాషా ప్రాతిపదికపై లెక్కించవలెను.

**ఉదాహరణ:** 6వ పరిచ్ఛేదము ప్రకారము ఏదేని సంవత్సరమునకు లెక్కించబడిన యోచించిన రెవెన్యూ ఒక వంద రూపాయలుగా ఉన్నట్లయితే, ఈ ఉప-పరిచ్ఛేదము నిమిత్తము పదిమాసముల కాలావధి చివరివరకు ఆర్జించగలిగి ఉండినట్టి యోచించిన రెవెన్యూను లెక్కించుటకుగాను 100×(5/6) = రూ. 83.33గా ఉండవలెను.

(బి) పరివర్తన కాలావధిలోని ఏదేని విత్తీయ సంవత్సరములో తత్సంబంధిత రెండు మాసముల కాలావధి ముగింపు వరకు రాజ్యముచే వసూలు చేయబడిన వాస్తవిక రెవెన్యూ ఈ క్రింది విధముగా ఉండవలెను-

(i) రాజ్యముచే వసూలు చేయబడిన రాజ్య పన్ను నుండి వాస్తవిక రెవెన్యూ, రాజ్య వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని 11వ మరియు 20వ అధ్యాయముల క్రింద రాజ్యముచే ఈయబడిన నికర వాపసులు;

(ii) [1][కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డుకు] చెందిన ప్రధాన ముఖ్య ఖాతాల నియంత్రణ అధికారిచే ధృవీకరించబడినట్లుగా అట్టి రాజ్యమునకు పంపకము చేయబడిన ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను; మరియు

(iii) 5వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (4)లో నిర్దిష్టపరచిన చట్టముల క్రింద సదరు రాజ్యముచే విధించబడిన ఏవేని పన్నుల వసూలు, అట్టి పన్నుల నికర వాపసు;

(సి) ఏదేని విత్తీయ సంవత్సరములో తత్సంబంధిత రెండు మాసముల కాలావధి ముగింపు సమయంలో ఏదేని రాజ్యమునకు చెల్లించదగు తాత్కాలిక నష్టపరిహారము, ఖండము (ఎ) ప్రకారము తత్సంబంధిత కాలావధి ముగింపు వరకు యోచించిన రెవెన్యూ మరియు పరివర్తన కాలావధిలోని సదరు విత్తీయ సంవత్సరములో గత రెండు మాసముల కాలావధి ముగింపు వరకు రాజ్యమునకు చెల్లించిన తాత్కాలిక నష్టపరిహారము ద్వారా తగ్గించబడి, ఖండము (బి)లో నిర్దేశించినట్లుగా సదరు కాలావధిలో ఒక రాజ్యముచే వసూలు చేయబడిన వాస్తవిక రెవిన్యూ మధ్య వ్యత్యాసమై ఉండవలెను.

---

1. 2018లోని 34వ చట్టము, 2వ పరిచ్ఛేదము ద్వారా "ఎక్సైజ్ మరియు కస్టమ్స్ కేంద్ర బోర్డు" అను పదముల కొరకు బదులుగా ఉంచబడినది. (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును.)

(5) భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నుండి ఆడిటు చేయబడిన రెవెన్యూ లెక్కలు అందిన మీదట ఉప-పరిచ్ఛేదము (3)లోని నిబంధనల ప్రకారము లెక్కించినట్టి రాజ్యమునకు చెల్లించదగు తుది నష్టపరిహార మొత్తము మరియు ఉప-పరిచ్ఛేదము (4)లోని నిబంధనల ప్రకారము సదరు విత్తీయ సంవత్సరములో రాజ్యమునకు విడుదలచేసిన పూర్తి తాత్కాలిక నష్టపరిహార మొత్తము మధ్య ఏదేని వ్యత్యాసం ఉన్న సందర్భములో దానిని తరువాతి విత్తీయ సంవత్సరములో రాజ్యమునకు విడుదలచేయు నష్టపరిహారమునకు సర్దుబాటు చేయవలెను.

(6) ఏదేని విత్తీయ సంవత్సరములో విడుదల చేయవలసి ఉన్నట్టి నష్టపరిహారము ఏదీలేనపుడు మరియు గత సంవత్సరములో రాజ్యమునకు ఏదేని మొత్తము అధికముగా విడుదల చేయబడిన సందర్భములో, ఈ మొత్తమును రాజ్య ప్రభుత్వముచే కేంద్ర ప్రభుత్వమునకు వాపసు చేయబడవలెను మరియు అట్టి మొత్తమును విహితపరచబడునట్టి రీతిలో నిధికి జమచేయవలెను.

సెస్సు విధించుట మరియు వసూలు చేయుట.

8. (1) ఐదు సంవత్సరముల కాలావధికి లేదా కౌన్సిలు సిఫారసులపై విహితపరచబడునట్టి కాలావధికి, కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని నిబంధనలను అమలులోకి తెచ్చిన తేదీ నుండి వస్తువులు మరియు సేవల పన్ను అమలు కారణముగా ఏర్పడు రెవెన్యూలోటుకుగాను రాజ్యములకు నష్టపరిహారమును అందించు నిమిత్తము, కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని 9వ పరిచ్ఛేదములో పొందుపరచినట్లుగా వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి చెందిన రాజ్యాంతర్గత సరఫరాలపై మరియు ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని 5వ పరిచ్ఛేదములో పొందుపరచినట్లుగా వస్తువులు మరియు సేవలు లేదా రెండింటికి చెందిన అట్టి అంతర్ రాజ్య సరఫరాలపై సెస్సును విధించవలెను. మరియు కౌన్సిలు చేసిన సిఫారసులపై విహితపరచబడునట్టి రీతిలో వసూలు చేయవలెను.

అయితే, అట్టి సెస్సు కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని 10వ పరిచ్ఛేదము క్రింద విధించు సమ్మిశ్రణము కొరకు ఎంపిక చేసుకొనుటకు నిర్ణయించే పన్ను చెల్లించదగు వ్యక్తిచే చేయబడిన సరఫరాలపై విధించదగునట్లుగా ఉండరాదు.

(2) అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా కౌన్సిల్ సిఫారసులపై కేంద్ర ప్రభుత్వము నిర్దిష్టపరచు విధముగా అనుసూచి యొక్క నిలువు వరుస(4)లో తత్సమానమైన నమోదులో తెలియజేసిన రేటును మించినట్టి రేటుకు విలువ, పరిమాణం ఆధారముగా లేదా అట్టి ప్రాతిపదికపై అనుసూచి యొక్క నిలువ వరుస (2)లో నిర్దిష్టపరచబడిన విధముగా వస్తువులు మరియు సేవలకు చెందిన అట్టి సరఫరాలపై సెస్సును విధించవలెను:

అయితే, వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి విలువ నిర్దేశం ప్రకారము ఏదేని వాటి సరఫరాపై సెస్సు విధించదగి ఉండినపుడు, వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి చెందిన రాజ్యాంతర్గత మరియు అంతర్ రాజ్య సరఫరాలన్నింటికి కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని 15వ పరిచ్ఛేదము క్రింద అట్టి ప్రతి యొక్క సరఫరాకు విలువను నిర్ధారించవలెను:

అంతేకాకుండా, కస్టమ్స్ టారిఫ్ చట్టము, 1975 క్రింద నిర్ధారించబడిన విలువపై కస్టమ్స్ చట్టము, 1962లోని 12వ పరిచ్ఛేదము క్రింద సదరు వస్తువులపై కస్టమ్స్ సుంకములు విధించబడినపుడు అట్టి పాయింటు వద్ద కస్టమ్స్ టారిఫ్ చట్టము, 1975లోని 3వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి భారతదేశములోనికి దిగుమతి చేయబడిన వస్తువులపై సెస్సును విధించవలెను మరియు వసూలు చేయవలెను.

1975లో 51వది.
1962లో 52వది.

రిటర్న్‌లు, చెల్లింపులు మరియు వాపసులు.

9. (1) వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి చెందిన ఒక పన్ను చెల్లించదగు సరఫరాను చేస్తున్నట్టి ప్రతియొక్క పన్ను చెల్లించదగు వ్యక్తి-

(ఎ) ఈ చట్టము క్రింద చెల్లించదగునట్టి రీతిలో సెస్సు మొత్తమును చెల్లించవలెను;

(బి) కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టము క్రింద దాఖలు చేయునట్టి రిటర్న్‌లతో పాటు అట్టి ప్రరూపములలో అట్టి రిటర్నులను సమర్పించవలెను; మరియు

(సి) చెల్లించిన అట్టి సెస్సు వాపసులకొరకై విహితపరచబడునట్టి ప్రరూపములో దరఖాస్తు చేసుకొనవలెను.

(2) దాఖలు చేయబడునట్టి ప్రరూపము మినహా, రిటర్న్‌లు మరియు వాపసులను క్లయిమ్ చేయుటను సమర్పించునట్టి అన్ని ప్రయోజనముల నిమిత్తము కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని నిబంధనలు మరియు వాటి క్రింద చేయబడినట్టి నియమములు, సదరు చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమముల క్రింద అట్టి సరఫరాలపై కేంద్ర పన్ను విధింపు మరియు వసూలుకు సంబంధించి అవి అనువర్తించునట్లుగా వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి చెందిన పన్ను చెల్లించదగిన అన్ని సరఫరాలపై 8వ పరిచ్ఛేదము క్రింద విధించదగు సెస్సు విధింపు మరియు వసూలుకు సంబంధించినంత వరకు వర్తింపుచేయవలెను.

సెస్సు రాబడులను నిధికి జమ చేయుట.

10. (1) 8వ పరిచ్ఛేదము క్రింద విధించదగు సెస్సు రాబడి మొత్తములు మరియు కౌన్సిల్‌చే సిఫారసు చేయబడునట్టి ఇతర మొత్తములు, వస్తువులు మరియు సేవల పన్ను నష్టపరిహార నిధి అనే కాలవ్యవధి గడిచిపోని నిధికి జమచేయవలెను. అది భారత ప్రభుత్వము యొక్క ప్రభుత్వ ఖాతాలో భాగముగా ఉండవలెను. మరియు సదరు పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన ప్రయోజనముల నిమిత్తము వినియోగించబడవలెను.

(2) 7వ పరిచ్ఛేదము క్రింద రాజ్యములకు చెల్లించదగిన అన్ని మొత్తములు నిధి నుండి చెల్లించబడవలెను.

(3) పరివర్తన కాలావధి ముగింపునాటికి నిధిలోని వినియోగించబడకుండా మిగిలివున్న మొత్తములో ఏభై శాతము కేంద్ర వాటాగా భారత సంచిత నిధికి బదిలీ చేయబడవలెను మరియు మిగిలిన ఏభై శాతము, రాజ్య పన్ను లేదా సందర్భానుసారము సంఘ రాజ్యక్షేత్ర వస్తువులు మరియు సేవల పన్ను నుండి వాటి మొత్తం రెవెన్యూ అనుపాతములో రాజ్యముల మధ్య పరివర్తన కాలావధి చివరి సంవత్సరములో పంపిణీ చేయబడవలెను.

[1][(3ఏ) ఉపపరిచ్ఛేదము (3)లో ఏమి ఉన్నప్పటికినీ, కౌన్సిల్ సిఫారసుల మేరకు, ఏదేని విత్తీయ సంవత్సరములోని పరివర్తన కాలావధిలోని ఏ సమయములోనైనను నిధిలో వినియోగించకుండా మిగిలి ఉండినట్టి మొత్తములో యాభై శాతమును కేంద్ర వాటాగా భారత సంచిత నిధికి బదిలీ చేయబడవలెను మరియు మిగిలిన యాభై శాతమును 5వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి వారి ప్రాతిపదిక సంవత్సరములో నిర్ధారించిన రెవెన్యూ దామాషాలో రాజ్యముల మధ్య పంపిణీ చేయబడవలెను.

అయితే, 7వ పరిచ్ఛేదము క్రింద విడుదల చేయవలసిన నష్టపరిహార అవసరము నిమిత్తము నిధిలో వసూలు చేయబడిన మొత్తములో ఏదేని రెండు మాసముల కాలావధిలో కొరత ఏర్పడితే దానిలో యాభై శాతము కౌన్సిల్ సిఫారసుల మేరకు కేంద్రము మరియు రాజ్యములకు బదిలీ చేసిన మొత్తమునకు మించకుండా కేంద్రము నుండి మరియు మిగిలిన యాభైశాతమును 5వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి వారి ప్రాతిపదిక సంవత్సరంలో నిర్ధారించిన రెవెన్యూ దామాషా ప్రకారం రాజ్యముల నుండి రాబట్టు కొనబడవలెను.]

(4) నిధికి సంబంధించిన ఖాతాలు, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నిర్దిష్టపరచినట్టి అంతరావధులలో అతనిచే లేదా అతను నియమించిన ఎవరేని వ్యక్తిచే ఆడిటు చేయబడవలెను. మరియు అట్టి ఆడిటుకు సంబంధించిన ఏదేని వ్యయమును కేంద్ర ప్రభుత్వముచే భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌కు చెల్లించదగినదిగా ఉండవలెను.

(5) భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ లేదా ఇందుకోసం అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధృవీకరించబడినట్లుగా నిధి ఖాతాలను, వాటిపై ఆడిటు నివేదికతో సహా పార్లమెంటు ప్రతి సదనం సమక్షములో ఉంచవలెను.

సెస్సుకు సంబంధించిన ఇతర నిబంధనలు.

11. (1) కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని నిబంధనలు మరియు పన్ను మదింపు, ఉత్పాదక పన్ను జమ, విధింపు లేని, తక్కువ విధింపు వడ్డీ, అపీళ్ళు, అపరాధములు మరియు శాస్తులకు సంబంధించిన వాటితో సహా వాటి క్రింద చేయబడిన నియమములు, సదరు చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమముల క్రింద అట్టి రాజ్యములోపలి సరఫరాలపై కేంద్ర పన్ను విధింపు మరియు వసూలుకు సంబంధించి అవి అనువర్తించునట్లుగా వస్తువులు మరియు సేవలకు చెందిన రాజ్యంలోపలి సరఫరాపై 8వ పరిచ్ఛేదము క్రింద విధించదగు సెస్సు విధింపు మరియు వసూలుకు సంబంధించి అవసరమైన మార్పులతో వర్తింపచేయవలెను.

(2) ఏకీకృత వస్తువులు మరియు సేవల పన్ను చట్టములోని నిబంధనలు మరియు మదింపు, ఉత్పాదక పన్ను జమ, విధింపులేని, తక్కువ విధింపు వడ్డీ, అపీళ్ళు అపరాధములు మరియు శాస్తులకు సంబంధించిన వాటితో సహా వాటి క్రింద చేయబడిన నియమములు, సదరు చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమముల క్రింద అట్టి అంతర్ రాజ్య సరఫరాలపై

---

1. 2018లోని 34వ చట్టము, పరిచ్ఛేదము 3 ద్వారా చొప్పించబడినది (1-2-2019 నుండి అమలులోనికి వచ్చును).

ఏకీకృత పన్ను విధింపు మరియు వసూలుకు సంబంధించి అవి అనువర్తించునట్లుగా వస్తువులు మరియు సేవలకు చెందిన అంతర్‌రాజ్య సరఫరాపై 8వ పరిచ్ఛేదము క్రింద విధించదగు సెస్సు విధింపు మరియు వసూలుకు సంబంధించి అవసరమైన మార్పులతో వర్తింపు చేయవలెను:

అయితే, 8వ పరిచ్ఛేదము క్రింద వస్తువులు మరియు సేవల సరఫరాపై విధించదగు సెస్సు విషయంలో ఉత్పాదక పన్ను జమ, సదరు పరిచ్ఛేదము క్రింద వస్తువులు మరియు సేవల సరఫరాపై విధించదగు సదరు సెస్సు చెల్లింపు నిమిత్తము మాత్రమే వినియోగించబడవలెను.

నియమములు చేయుటకు అధికారము.

12. (1) కేంద్ర ప్రభుత్వము, కౌన్సిలు సిఫారసులపై అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టములోని నిబంధనలను అమలు జరుపుటకై నియమములను చేయవలెను.

(2) ప్రత్యేకముగాను మరియు పైన పేర్కొనిన అధికార వ్యాపకతకు భంగం కలుగకుండాను ఈ క్రింది విషయాలన్నింటి కొరకైనను లేదా వాటిలో వేటి కొరకైనను అట్టి నియమములను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద సంవిధానపు 279ఏ అనుచ్ఛేదములోని ఖండము (4) ఉప-ఖండము (జి)లో నిర్దేశించిన రాజ్యముల మొత్తం ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూలో చేర్చబడిన షరతులు;

(బి) సంబంధిత రాజ్య సంచిత నిధిలో జమచేయబడనట్టి రెవెన్యూలలో ఏదేని భాగమునకు అధ్యధీనమైన షరతులను, 5వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (6) క్రింద రాజ్యపు మొత్తము ప్రాతిపదిక సంవత్సర రెవెన్యూలో చేర్చవలెను;

(సి) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద కేంద్ర ప్రభుత్వమునకు రాజ్య ప్రభుత్వములచే నష్టపరిహారమును వాపసుచేయు రీతి;

(డి) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సెస్సు విధింపు మరియు వసూలుచేయు రీతి మరియు దాని విధింపు కాలావధి;

(ఇ) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సెస్సు చెల్లింపు, రిటర్న్‌ల దాఖలు, మరియు సెస్సు వాపసు రీతి మరియు ప్రరూపములు; మరియు

(ఎఫ్) నియమముల ద్వారా విహితపరచునట్టి లేదా విహితపరచబడునట్టి లేదా దేని కొరకైతే అట్టి నిబంధన చేయబడునో దానికి సంబంధించిన అట్టి ఏదేని ఇతర విషయము.

పార్లమెంటు సమక్షములో నియమములను ఉంచుట.

13. ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమము, దానిని చేసిన వెంటనే వీలైనంత త్వరగా పార్లమెంటు అధివేశనములోనున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగానీ, వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరి యుండవచ్చును. పైన చెప్పినట్టి అధివేశనమునకు లేదా వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయ సదనములు ఆ విషయములో

ఏదేని మార్పుచేయుటకు అంగీకరించినచో లేక ఉభయ సదనములు ఆ నియమమును చేయరాదని అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును. లేక సందర్భానుసారముగా ఎట్టి ప్రభావమును కలిగి ఉండదు, అయినప్పటికినీ అట్టి ఏదేని మార్పు లేక రద్దు అంతకు పూర్వము, ఆ నియమము క్రింద చేసివుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

ఇబ్బందులను తొలగించు అధికారము.

14. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఉత్పన్నమయినచో కేంద్ర ప్రభుత్వము, అట్టి ఇబ్బందిని తొలగించుట ఆవశ్యకమని లేదా ఉపయుక్తమని భావించినపుడు ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండా కౌన్సిలు సిఫారసులపై అధికారిక రాజపత్రములో ఉత్తరువును ప్రచురించుట ద్వారా అట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభము నుండి [1][ఐదు సంవత్సరముల] కాలావధి ముగిసిన తరువాత ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఉత్తరువు ఏదియు చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు అది చేయబడిన వెనువెంటనే పార్లమెంటు ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

---

1. 2020లోని 12వ చట్టము, పరిచ్ఛేదము 140 ద్వారా "మూడు సంవత్సరములకు" బదులుగా ఉంచబడినది. (27-3-2020 నుండి అమలులోనికి వచ్చును)

# అనుసూచి
## (8(2) పరిచ్ఛేదమును చూడుము)

1. ఈ అనుసూచిలో "టారిఫ్ అంశము", "శీర్షిక", "ఉప-శీర్షిక", మరియు "అధ్యాయము"లకు నిర్దేశించి అవి ఉన్నచోట వరుసగా, కస్టమ్స్ టారిఫ్ చట్టము, 1975 (1975లో 51)లోని మొదటి అనుసూచిలో ఉన్నట్టి టారిఫ్ అంశము, శీర్షిక, ఉప-శీర్షిక మరియు అధ్యాయము అని అర్థము చేసుకొనవలెను.

2. కస్టమ్స్ టారిఫ్ చట్టము, 1975 (1975లో 51)లోని మొదటి అనుసూచి అర్థాన్వయము కొరకు నియమములు, పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచిలోని అధ్యాయపు టిప్పణిలు మరియు సాధారణ వివరణాత్మక టిప్పణిలు అవి ఉన్నంత వరకు ఈ అనుసూచి అర్థాన్వయమునకు వర్తింపచేయవలెను.

| వరుస సంఖ్య | వస్తువులు లేదా సేవల సరఫరా వివరణ | టారిఫ్ అంశము, శీర్షిక, ఉపశీర్షిక, అధ్యాయము, లేదా వస్తువులు లేక సేవల సరఫరా సందర్భాన్నిబట్టి | వసూలు చేయదగు వస్తువులు మరియు సేవల పన్ను నష్టపరిహార సెస్సు గరిష్ఠ రేటు. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | పాన్ మసాలా | 2106 90 20 | నూట ముప్పది ఐదు శాతము విలువనుబట్టి. |
| 2. | పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులతో సహా తయారు చేయబడిన పొగాకు ప్రత్యామ్నాయములు. | 24 | వెయ్యి స్టిక్‌లకు నాలుగు వేల నూటడెబ్బది రూపాయలు లేదా రెండువందల తొంభై శాతము విలువను బట్టి లేక దానికి చెందిన సమ్మేళనము, అయితే ఒక వెయ్యి దానికి అదనంగా ఉన్న స్టిక్‌లకు నాలుగు వేల నూట డెబ్బది రూపాయలకు మించకుండాను, మరియు రెండు వందల తొంభై శాతము విలువనుబట్టి. |
| 3. | బొగ్గు, నేలబొగ్గు దిమ్మలు, అండాకారంలో ఉన్న వస్తువులు మరియు బొగ్గు లిగ్నైట్ నుండి తయారుచేయబడిన అటువంటి ఘన ఇంధనములు, ముద్దగా ఉన్నట్టివి లేదా లేనట్టివి, నల్లరాయి, బొగ్గుబారిన చెట్టు చేమలను మినహాయించి (బొగ్గు బారిన చెత్తతోసహా) ముద్దగా ఉన్నట్టివి లేదా లేనట్టివి. | 2701, 2702 లేదా 2703 | టన్ను ఒక్కింటికి నాలుగు వందల రూపాయలు. |

అ

| వరుస సంఖ్య | వస్తువులు లేదా సేవల సరఫరా వివరణ | టారిఫ్ అంశము, శీర్షిక, ఉప-శీర్షిక, అధ్యాయము, లేదా వస్తువులు లేక సేవల సరఫరా సందర్భాన్నిబట్టి | వసూలు చేయదగు వస్తువులు మరియు సేవల పన్ను నష్టపరిహార సెస్సు గరిష్ట రేటు. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 4. | వాయు పూరిత జలములు | 2202 10 10 | పదిహేను శాతము విలువనుబట్టి. |
| [1][4ఏ. | డ్రైవరుతో సహా పదమూడు మందికి మించనట్టి వ్యక్తుల రవాణా కొరకైన మోటారు వాహనములు. | 8702 10<br>8702 20<br>8702 30 లేదా<br>8702 90 | ఇరవై ఐదు శాతము విలువనుబట్టి.] |
| 5. | వ్యక్తులను రవాణచేయుటకై ప్రధానముగా రూపొందించబడిన మోటారు కార్లు మరియు ఇతర మోటారు వాహనములు (డ్రైవరుతో సహా పదిమంది లేదా అంతకంటె ఎక్కువ మంది వ్యక్తులను రవాణా చేయు మోటారు వాహనములు కానివి), స్టేషన్ వ్యాగన్లు మరియు రేసింగు కార్లతో సహా. | 8703 | [2][ఇరవైఐదు శాతము విలువనుబట్టి.] |
| 6. | ఏవేని ఇతర సరఫరాలు. | | పదిహేను శాతము విలువనుబట్టి. |

జి. నారాయణ రాజు,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

---

1. 2018లోని 9వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 2 చొప్పించబడినది (2-9-2017 నుండి అమలులోనికి వచ్చును.)
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 2, "విలువనుబట్టి పదిహేను శాతము" కొరకు బదులుగా ఉంచబడినది (2-9-2017 నుండి అమలులోనికి వచ్చును).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati.